## క్లుప్తంగా

### మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధిగా మహేష్



**తొర్రూరు రూరల్:** మాల మహానాడు సంఘం జిల్లా అధికార ప్రతినిధిగా మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన చిట్టిమల్ల మహేష్‌ను నియమిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు పిల్లి సుధాకర్ మంగళవారం తెలిపారు.

### ముందస్తు పన్ను చెల్లిస్తే 5శాతం రాయితీ

**తొర్రూరు:** మున్సిపాలిటీలో ముందస్తుగా ఆస్తి పన్ను చెల్లించే వారికి 5శాతం రాయితీ కల్పిస్తున్నామని, దీన్ని పట్టణ వాసులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య కోరారు. మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆస్తి పన్ను రాయితీపై స్థానికులకు అవగాహన కల్పించారు. చైర్మన్ మాట్లాడుతూ.. వందశాతం పన్నుల వసూలే లక్ష్యంగా పురపాలక శాఖ 'ఎర్లీ బర్డ్' పథకాన్ని అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది పట్టాభి, ఉపేందర్, వెంకన్న, ఉప్పలయ్య, మురళి, సురేష్, రాజశేఖర్, యాకన్నలు పాల్గొన్నారు.

### సాదాసీదాగా మండల సభ

**కురవి:** మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ గుగులోత్ పద్మావతిరవినాయక్ అధ్యక్షతన మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సాదాసీదాగా జరిగింది. మండల వ్యవసాయ శాఖ అధికారి మంజుఖాన్ మాట్లాడుతూ... గత ఖరీఫ్ సీజన్‌లో పంటల వివరాలను వెల్లడించారు. నిత్యావసర సరుకుల పంపిణీపై తహసీల్దార్ ఇమ్మానీయేల్ వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుగులోత్ పద్మావతి, ఎంపీడీఓ సరస్వతీ, తహసీల్దార్ ఇమ్మానీయేల్, ఆత్మ చైర్మన్ తోటలాలయ్య, బజ్జూరి పిచ్చిరెడ్డి, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### లెనిన్ పోరాట మార్గాన్ని అనుసరించాలి

**నెహ్రూసెంటర్:** కమ్యూనిస్టు విప్లవోద్యమానికి ముఖ్యభూమిక పోషించిన లెనిన్ పోరాట మార్గాన్ని అనుసరించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. లెనిన్ జయంతి, సీపీఐ(ఎంఎల్) పార్టీ 54వ ఆవిర్భావ సభలను ఈనెల 22న వాడవాడల నిర్వహించాలని జిల్లా కేంద్రంలో మంగళవారం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు వీరన్న, యాకయ్య, శ్రీకాంత్, రమేష్, రవి, వెంకన్న, సురేష్, రాము పాల్గొన్నారు.

### ఆదరిస్తే మెరుగైన సేవలందిస్తాం



**దోర్నకల్:** ఆర్టీసీ బస్సులను ఆదరిస్తే మెరుగైన సేవలందిస్తామని మహబూబాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ విజయ్‌కుమార్ తెలిపారు. మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో డిపో మేనేజర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితమన్నారు. సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అజీముద్దీన్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పుల్లు, ఎంపీటీసీ సభ్యురాలు నాగమణిమధుసుదన్ పాల్గొన్నారు.

### రుణమాఫీ చేయాలి

**కురవి:** రైతులకు రుణమాఫీ చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నల్లపు సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని సూదనపల్లి శివారు బీబీనాయక్ తండా జీపీలోని జాటోత్ తండాలో సంఘం సమావేశం నిర్వహించి జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రామ్, బాలు, లచ్చు, రవి, హామీ పాల్గొన్నారు.

# రూ.50 కోట్లతో మరింత అభివృద్ధి

● ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

**మహబూబాబాద్:** సీఎం కేసీఆర్ మానుకోట మున్సిపాలిటీకి కేటాయించిన రూ.50కోట్లతో మరింత అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 20, 21, 24, 35 వార్డులలో మంగళవారం ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డితోపాటు అధికారులు, కౌన్సిలర్లు పర్యటించి ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 20వ వార్డులో పలు పార్టీల నుంచి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మార్నెని వెంకన్న, చిట్యాల జనార్దన్, గద్దె నీరజా ఏతం సురేష్, నాయకులు గద్దె రవి, శంకర్, రామరాజు యాకన్న తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్: 35వ వార్డులో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

**రాంజాన్ కానుకల పంపిణీ**

**నెల్లికుదురు:** ఏ ప్రభుత్వం చేయని విధంగా పార్టీలకు అతీతంగా పలు సంక్షేమ పథకాలను అన్నివర్గాలకు అందిస్తున్న నిరుపేదల ఆశాజ్యోతి సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కొనియాడారు. మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఆవరణంలో మంగళవారం రంజాన్ కానుకలు, పలువురి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ యోగేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు మేకపోతుల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు వెన్నాకుల వాణి, నాయకులు బాలాజీ నాయక్, వెంకట్‌రెడ్డి, రమేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

**పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

**కేసముద్రం:** పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, పేద ముస్లింలకు రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, గాయత్రి గ్రానైట్ అధినేత వద్దిరాజు కిషన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, తహసీల్దార్ అబీద్‌అలీ, సర్పంచ్ దార్ల రామ్మూర్తి, పీఏసీఎస్ చైర్మన్ దికొండ వెంకన్న, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ దామరకొండ ప్రవీణ్‌కుమార్, నాయకుడు నీలం దుర్గేష్, మండల అధ్యక్షుడు ఎండీ.నజీర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కేసముద్రం: రంజాన్ కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# ఓటు అడిగే హక్కు నాకే ఉంది

● ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

**నర్సింహులపేట:** వచ్చే ఎన్నికల్లో ఈ ఒక్కసారి ఓటు వేసి గెలిపించి మీకు సేవ చేసే భాగ్యం కల్పించాలని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. నియోజక వర్గం దేవాలయం అని, ప్రజలు దేవుళ్లు అని, నేను పూజారిగా ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు నాకే ఉందని, ఎన్నికల్లో ఎదురుగా ఎవరు నిలబడిన చిత్తుగా ఓడటం ఖాయమని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీ మాలోతు కవిత మాట్లాడారు. నాన్న మంచితనం, అయన పెంపకం వల్లనే ధైర్యంతో బరిలో నిలిచి చిన్న వయసులో ఎమ్మెల్యే, కేసీఆర్ దయతో ఎంపీ అయ్యానన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, డోర్నకల్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర, జెడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ టేకుల సుశీల, పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, కాలసాని దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్, పక్కన ఎంపీ కవిత

# మైనార్టీల సంక్షేమానికి సీఎం కృషి



తొర్రూరు: రంజాన్ కానుకలు అందజేస్తున్న ఎంపీపీ అంజయ్య, జెడ్పీటీసీ శ్రీనివాస్



కేసముద్రంలో: కానుకలు అందజేస్తున్న ఎస్సై తిరుపతి

**తొర్రూరు:** మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ సమ ప్రాధాన్యం ఇస్తున్నారని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం తరఫున ముస్లింలకు కానుకలు అందించారు. అనంతరం 44 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, తహసీల్దారు నాగేంద్రప్రసాద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సీతారాములు, కోఆప్షన్ సభ్యుడు అంకూస్, నాయకులు పాల్గొన్నారు.

**కురవి:** అన్నిమతాల ప్రజలు సోదరభావంతో మెలగాలని ఎంపీపీ గుగులోత్ పద్మావతిరవినాయక్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో రంజాన్ పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని రంజాన్ గిఫ్టులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ తోటలాలయ్య, ఎంపీడీఓ సరస్వతీ, తహసీల్దార్ ఇమ్మానీయేల్, వైస్‌ఎంపీపీ దొంగలి నర్సయ్య, నాయకులు పిచ్చిరెడ్డి, రాజునాయక్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ ముస్తాఫా, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**సేవాధృక్పథాన్ని కలిగి ఉండాలి**

**కేసముద్రం:** సమాజంలో ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని ఎస్సై కోగిల తిరుపతి అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఇమ్దాద్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రూ.45వేల విలువైన పండుగ సామగ్రిని, 21మంది వితంతువులకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ బాధ్యులు నవాజ్‌అహ్మద్, హషాం, షబ్బీర్, మున్వర్, ఎండీ.అయాబ్‌ఖాన్, నూరుద్దిన్ పాల్గొన్నారు.

# ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి

**మహబూబాబాద్ అర్బన్:** కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం పగడ్బందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయికుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటర్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ.. డొనేషన్ల పేరుతో రూ.లక్షల వసూలు చేస్తున్నారని, ఫీజులు నియంత్రించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. జిల్లాలో రూ.4వేల కోట్ల పెండింగ్ స్కాలర్‌షిప్‌లు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సూర్యప్రకాష్, నాయకులు సింహాద్రి, భూక్యా రాజేష్, లక్ష్మణ్, కే. భరత్ మురళి, సంతోష్, విష్ణు వర్ధన్, గణేష్ పాల్గొన్నారు.

**కురవి:** ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల మధు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గుడి సెంటర్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వీరేందర్, మురళీ, గణేష్, వెంకటేష్, మహేష్, ప్రశాంత్, నరేష్ పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: నిరసన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

### డబ్బుల వసూళ్లపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**కేసముద్రం:** మండలంలోని భుక్యారాంతండా జీపీలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని ఇప్పిస్తామంటూ కొందరు దళారులు, రైతుల వద్ద అక్రమంగా డబ్బులను వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ మంగళవారం మహబూబాబాద్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేసినట్లు ఆ తండాకు చెందిన నరేష్, రాజు, నాగన్న, బోజ్యాతోపాటు పలువురు ఒక ప్రకటనలో తెలిపారు. తండాలో సుమారు 50 ఎకరాలకు పైగా ఖాళీగా ప్రభుత్వ భూమి ఉందని, దీనిపై తప్పుడు పత్రాలను సృష్టించి పోడుభూములకు పట్టాలను ఆసరాగా చేసుకుని, పాసు బుక్కులు ఇప్పిస్తామంటూ రైతుల వద్ద ఎకరానికి సుమారు రూ.లక్ష చొప్పున వసూలు చేస్తున్నారని తెలిపారు. దీనిపై విచారణ జరిపి దళారులపై తగు చర్యలు తీసుకోవాలంటూ వారు పిర్యాదులో పేర్కొన్నారు.

# సేవా కార్యక్రమాలు అభినందనీయం



గొడుగు అందిస్తున్న క్లబ్ ప్రతినిధులు

**తొర్రూరు:** సమాజ హితమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఆర్డీఓ ఎల్. రమేష్ అన్నారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు వజినెపల్లి అనిల్‌కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని వారి ఆర్థిక సహకారంతో క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని ఫత్తేపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కలర్ పెన్సిళ్లు అందించారు. కార్యక్రమంలో క్లబ్ జిల్లా ఇన్‌చార్జ్ ప్రద్దుటూరి గౌరీశంకర్, ప్రధాన కార్యదర్శి చిదిరాల నవీన్, కోశాధికారి మహేష్, వనితాక్లబ్ అధ్యక్షురాలు దీప, క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

**తొర్రూరు:** రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతుందని, లీకేజీలు, ప్యాకేజీలతో రాష్ట్ర పాలన సాగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఆదరించి గెలిపించాలని ప్రచారం చేశాడు. ఈ కార్యక్రమంలో బీజేపీ అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, నాయకులు రామ్మోహన్‌రెడ్డి, కుమార్, రాజేష్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను అందజేస్తున్న సోమయ్య

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



పెద్దవంగరలో ఇఫ్తార్ విందు..

**పెద్దవంగర:** మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, నాయకులు కుమారస్వామి, రవి, ఎంపీటీసీ సభ్యురాలు సౌజన్య నగేష్, పాల్గొన్నారు.

**గార్ల:** మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు గార్ల పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ మంగళవారం స్థానిక మసీద్‌లో ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్లా, హకీం, మౌలాన, బుడాన్, జిలాని, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వీఓఏల దీక్షలు

సమస్యల పరిష్కారం కోసం వీఓఏలు చేపట్టిన నిరవధిక దీక్ష మంగళవారం రెండో రోజు కొనసాగింది. వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. నెల్లికుదురులో వీఓఏలకు కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్ సంఘీభావం తెలిపారు. - సాక్షి నెట్‌వర్క్



నెల్లికుదురు: వీఓఏల సమ్మెలో మాట్లాడుతున్న బలరాం నాయక్



నెహ్రూసెంటర్: సమ్మెలో పాల్గొన్న వీఓఏలు



బయ్యారంలో..



గూడూరులో..



గార్లలో..



గంగారంలో..

## క్రైం కార్నర్..

**ముగ్గురిపై కేసు నమోదు**

**గార్ల:** కులాంతర వివాహం చేసుకున్న మహిళను, శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న మంగళవారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలిలావున్నాయి. గార్ల మండలం తిర్లాపురం గ్రామానికి చెందిన జ్యోతి, కిరణ్‌లు 14 ఏళ్ల క్రితం కులాంతర వివాహం చేసుకున్నారు. భార్యాభర్తలు సంసార జీవితం అన్యోన్యంగా కొనసాగుతుంది. కిరణ్ మేనత్తలైన రేణుక, లక్ష్మి, గంగలు కలిసి చీటికిమాటికి కులాంతర వివాహం చేసుకున్నావని, నీది మాకంటే తక్కువ కులం అంటూ భర్త లేని సమయంలో జ్యోతిని శారీరకంగా, మానసికంగా వేధించడమే కాకుండా కొట్టడంతో, తట్టుకోలేక జ్యోతి ఈనెల 4వ తేదీన పురుగు మందు తాగింది. 10రోజుల పాటు మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం జ్యోతి మంగళవారం భర్త కిరణ్ మేనత్తలైన ముగ్గురు మహిళలపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈమేరకు ఎస్సై రేణుక, లక్ష్మి, గంగ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు.

**అక్రమంగా నిల్వచేసిన నల్లబెల్లం స్వాధీనం**

**కొత్తగూడ:** గుడుంబా తయారీకి వినియోగించే నల్లబెల్లాన్ని కొత్తగూడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై నగేష్ తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగూడ మండలం కార్లాయి గ్రామ శివారు తండాకు చెందిన బోడ వీరన్న ఇంట్లో నల్లబెల్లం అక్రమంగా నిల్వ చేసినట్లు వచ్చిన సమాచారం మేరకు ఆకస్మిక తనిఖీ చేశారు. 4.50క్వింటాళ్ల బెల్లం, 20కేజీల పటికను స్వాధీనం చేసుకుని వీరన్న పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. తనిఖీల్లో హెడ్‌కానిస్టేబుల్ బాలాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

**వడదెబ్బకు వ్యక్తి మృతి**

**తొర్రూరు రూరల్:** తీవ్ర ఎండ దెబ్బకు ఓ వ్యక్తి గురై మృతి చెందిన సంఘటన మండలంలోని వెంకటాపురం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై లింగారెడ్డి కథనం ప్రకారం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గులాబ్‌సింగ్ (50) అనే వ్యకి టార్పాలీన్‌లు విక్రయిస్తూ తమ జీవనాన్ని సాగిస్తున్నారు. ఈక్రమంలో గులాబ్‌సింగ్ ఎండ దెబ్బ తాకడంతో బస్టాండ్ సెంటర్‌లో సేద తీర్చుకుంటూ అస్వస్థతకు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై లింగారెడ్డి మృతుడి వివరాలు సేకరించి, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు చెప్పారు.

**గుండెపోటుతో ఒకరు..**

**చిన్నగూడూరు:** గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన చేపూరి బాలరాజు(65) ఉదయం ఇంట్లోనే ఒక్కసారిగా తీవ్ర గుండె నొప్పితో విలవిలలాడుతూ క్రింద పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. కుటుంబ పెద్ద చనిపోవడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

**ఆలయ పూజారి మృతి**

**డోర్నకల్:** మండలంలోని లింబ్యాతండా రాంసింగ్‌బాబా(వేంకటేశ్వరస్వామి) ఆలయ పూజారి గుగులోత్ దేవుల బాబోజీ(80) మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. రెండు రోజుల క్రితం అస్వస్థతకు గురై కోలుకున్న దేవుల సోమవారం రాత్రి భోజనం చేసి పడుకోగా తెల్లవారుజామున నిద్రలోనే చనిపోయాడు.

# పాత పెన్షన్ పునరుద్ధరణపై హర్షం

**మరిపెడ రూరల్:** హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పునరుద్ధరిస్తూ ఆ రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడంపై టీఎస్ సీపీఎస్ ఈయూ రాష్ట్ర కార్యదర్శి లింగాల మహేష్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశాడు. తెలంగాణలో కూడా పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
ఫతేపూర్ బ్రాంచి (21562), మహబూబాబాద్ జిల్లా.

**స్వాధీనత ప్రకటన (లాంఛనముగా)**

రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఫతేపూర్ బ్రాంచి, మహబూబాబాద్ జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13(12) తో చదువుకునే సెక్షన్ 13(2) యొక్క నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీమతి దొనికెన వెన్నెల, భర్త: ఉపేందర్,** ఇంటి నెం.13/65/డి3/1, కంటాయపాలెం రోడ్డు, సిద్ధార్థ స్కూల్ దగ్గర, తొర్రూరు గ్రామము, తొర్రూరు మండలం, మహబూబాబాద్ జిల్లా-506163, **సహ-ఋణగ్రహీత: శ్రీ దొనికెన ఉపేందర్, తండ్రి: యాదగిరి,** ఇంటి నెం.11-14, సాయినగర్, తొర్రూరు-506163, A/c. No: 62483960810 (House Loan), 37759245683 (Top Up Loan) వారిని నోటీసులో ఉదహరించబడిన **03-02-2023 తేదీనాటికి చెల్లించవలసిన బకాయిమొత్తం రూ.18,33,003/-(అక్షరాల పద్దెనిమిది లక్షల ముప్పైమూడు వేల మూడు రూపాయలు మాత్రమే) + వడ్డీ & ఖర్చులు** సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.03.02.2023 న డిమాండ్ నోటీసు జారీచేయబడినది.**

ఋణగ్రహీతలు/ హామీదారులు మొత్తం బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు నోటీసు ఇవ్వి, ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము **ది.13-04-2023**న దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత తీసుకోవడమైనదని** ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బ్యాంకు వారికి **13-04-2023 తేదీనాటికి చెల్లించవలసిన బకాయిమొత్తం రూ.18,31,549/-(అక్షరాల పద్దెనిమిది లక్షల ముప్పైఒక్క వేల ఐదు వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + వడ్డీ & ఖర్చులు** మొదలవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఫతేపూర్ బ్రాంచి, మహబూబాబాద్ జిల్లా** వారి ఛార్జికి లోబడి ఉండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలకు / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**ఆస్తి యొక్క షెడ్యూలు**

**ది.20-02-2015 తేదీగల దస్తావేజు నెం. 941/2015** ప్రకారము **శ్రీమతి దొనికెన వెన్నెల, భర్త: ఉపేందర్ పేరునగల ఆస్తి,** మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం, తొర్రూరు గ్రామము, సర్వే నెం.138 నందు 200 చ॥గ॥ విస్తీర్ణముగల ఇంటి ప్లాట్ నెం.87కు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: ఉత్తరం:** కె.వీరారెడ్డి మరియు ఇతరుల యొక్క ప్లాట్ నెం.86; **దక్షిణం:** డి.రమణ యొక్క ప్లాట్ నెం.88; **తూర్పు:** 25 అ॥ ప్రతిపాదిత రోడ్డు; **పడమర:** కె.వీరారెడ్డి మరియు ఇతరుల యొక్క ప్లాట్ నెం.84.

తేది : 13.04.2023
ప్రదేశం : ఫతేపూర్
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
మహబూబాబాద్ :
9010144453
Office mail : wglsakshiadvt@gmail.com


## సంక్షిప్త సమాచారం

**కష్టపడితేనే గుర్తింపు**

**మహబూబాబాద్ అర్బన్:** కష్టపడ్డ వారికి ఎప్పుడు గుర్తింపు లభిస్తుందని, అవార్డులు మరింత బాధ్యతను పెంచుతుందని తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గుమ్ముడూరులో మంగళవారం దళిత రత్న అవార్డు గ్రహీత కూనపూరి నీలేష్ రాయ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సూర్ణపు సోమయ్య, నాయకులు సూర్ణపు ముత్తయ్య, మహేష్, అరుణ్, రాంమూర్తి, పుష్పరాజ్, జాని, మురళి, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్యేక పూజలు**

**మరిపెడ:** మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని మాకుల వేంకటేశ్వర స్వామి జాతరను కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ ఇన్‌చార్జ్ రాంచంద్రునాయక్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలోని వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. సోమ్లతండా సర్పంచ్ భూక్య కృష్ణ, నాయకులు రవి, తాజుద్దీన్ పాల్గొన్నారు.

**టీడీపీ ఇంటింటి ప్రచారం**

**మహబూబాబాద్ రూరల్:** ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రోటిబండతండా గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రామచందర్ రావు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొండపల్లి రామచంద్రమ్మ, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూక్య సునీత మంగీలాల్, పార్లమెంట్ కార్యదర్శి ప్రేమ్‌చంద్ వ్యాస్, మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర సుమన్, తదితరులు పాల్గొన్నారు.

**జేపీఎస్‌లను క్రమబద్ధీకరించాలి**

**మరిపెడ/మరిపెడ రూరల్:** జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని కార్యదర్శులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శులు లెనిన్, రామోజీ, వెంకన్న, నరేష్, సుమలత, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వం స్పందించాలి**

**మహబూబాబాద్ రూరల్:** జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని జేపీఎస్‌ల మండల అధ్యక్షుడు సుందర్ అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీరించాలని మంగళవారం జేపీఎస్‌లు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో జేపీసీఎస్ కార్యదర్శి శేఖర్, ట్రెజరర్ పార్వతి, కృష్ణవేణి, ఉపేందర్, వెంకన్న, నరేష్, మహేష్ పాల్గొన్నారు.

**నేటినుంచి సమ్మె చేపడతాం**

**దంతాలపల్లి:** నేటినుంచి మండల కేంద్రంలో మండల వీఓఏల నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు వీఓఏల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ తెలిపారు. ఈ సందరర్భంగా మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. 20 సంవత్సరాల నుంచి అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నామన్నారు. ప్రభుత్వం స్పందించి న్యాయపరమైన కోర్కెలు తీర్చే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో వీఓఏల జిల్లా నాయకులు పవన్, మండల అధ్యక్షుడు నిరంజన్, రాము, మంజుల, సోమశేకర్, తదితరులు పాల్గొన్నారు.

**బియ్యం అందజేత**

**కేసముద్రం:** కేసముద్రంవిలేజ్‌కి చెందిన గుండు కొమురమ్మ, గుండు సాయిలు ఇటీవల మృతిచెందగా మంగళవారం బాధిత కుటుంబానికి ముస్లింలు 50కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో రహ్మతీయా మసీద్ దర్గా కమిటీ అధ్యక్షుడు షేక్ యాకుబ్‌పాషా, ప్రధాన కార్యదర్శి మహ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

**చలివేంద్రం ప్రారంభం**

**కురవి:** సీరోలు మండలం తాళ్లసంకీస గ్రామంలో మంగళవారం జీవన్‌ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ అజ్మీరా సురేష్ పాల్గొన్నారు.

**జాలరికి చిక్కిన 11కేజీల చేప**



**చిన్నగూడూరు:** మత్స్యకారులకు పదకొండు కేజీల చేప చిక్కిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మంగళవారం మధ్యాహ్నం స్థానిక ముత్యాలమ్మ చెరువులో చేపలు పడుతున్న క్రమంలో ఓ మత్స్యకారుడి వలలో ఏకంగా పదకొండు కేజీల బరువున్న చేప పడింది. చేపను గ్రామస్తులు ఎంతో ఆసక్తిగా తిలకించారు.


సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎస్.కె. అన్వర్, (S.R) : 7997958185
ఎం. మురళి, (S.R) (తొర్రూరు) : 7680822646